సేవా వ్రతమహిమ



mohan PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథ నిలయం

మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం - 533101.

సేవావ్రతమహిమ.

కొండిపర్తి వీరభద్రాచార్యులుగారిచే
రచియింపఁబడినది.

ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
అయ్యంకి వేంకటరమణయ్యచే
ముద్రింపబడి ప్రకటింపబడియె.

వెల ౦౹ అణా.] ౧౯౨౦. [బెజవాడ.

సేవా వ్రత [illegible]

సేవ యనగా నొకని యొద్ద గొలువుండి వాని యాజ్ఞల ననుసరించి పని చేయుట యని సామాన్యముగ నెంచబడుచున్నది. ఇం దుత్తరువుల జేసి పని చేయించుకొనువాడొకడు నట్టియుత్తరువుల ననుసరించి పని చేయువాడొకడు నుండవలయును. వీరిలో బని చేయువానికి బనిచేయించుకొనువాడు ఋణస్థు డగుచున్నాడు. అధికారగర్వముచే గాని, ధనగర్వముచే గాని యింకె నేవిధమగు గర్వముచే గాని పనిం జేయించుకొనునతడు ఋణమను భావము ప్రకటిత మగుట యొప్పుకొనక పోవచ్చును. కాని యా భావమును మాత్ర మతడు భ్రాంతిగ నంగీకరింపక పోవుట లేదు. వ్యక్తమ్ము కాకున్నను ఋణమను భావము స్ఫురించుటచేతనే తా నేదియో ధనమునో దానితో దుల్యమగు మరొకదానినో సేవయొనర్చువాని కిడి

తాను ముక్తుడగుచున్నాడు. అటులు గాక యెవడు సేవలజేయించుకొని ప్రతిఫలమును నొసంగడో యతడు ఋణమును పెంచుకొనుచున్నాడు. ఒకడిట్లు ఋణగ్రస్థు డైనకొలదిని నికృష్టు డగుచుండును. అయినను నధికారబలము గలవారును, హెచ్చుపలుకుబడిగలవారును ననేకులచేత సేవల జేయించుకొనుచు, బ్రతిఫలముగ దమ దంభమును బ్రకటించుటచేతనే తృప్తులయి తాము ఋణమును బెంచుకొనుచుండుటను గ్రహింపజాలకుండుట శోచనీయము. మఱియు నెవడేనియు నట్టి ప్రతిఫలశూన్యమగు సేవ నొనర్పజాలనియెడ వా రాగ్రహము బూనుటయు, వృథాగా నపకారముల జేయ సాహసించుటయు గూడ సంభవించుచుండును. ఇదెంతయు విపరీతము! సేవల గ్రహించువారి విషయ మింతట విడిచి సేవల నొనర్చువారి సంగతి విచారింతము.

ఒకడు మఱొకని కెందులకై సేవ చేయుచున్నాడు? ప్రపంచమున నేపురుషుడును

నన్యులతోడ సంబంధము లేక జీవింపజాలడు. మిగుల ననాగరికస్థితియందు గూడ నరున కేదో యొక సమయమున నితరుల సహాయము గావలయును. రోగపీడితు డైనప్పుడైనను మఱొకని సహాయము నపేక్షించును. నాగరికము నందిన సంఘములందు ధనాఢ్యులగువారితరుల సహాయము నపేక్షింప నవసరములేదని కొందఱనుకొందురు. కాని వారికీ యితరుల సహాయ మత్యావసరము. ఆ సహాయమును ధనమునిచ్చి సంపాదించుటచే వారు దానిని ధనము చేగూర్చుచున్న దని భ్రమింతురు. పరుల సహాయమును జేకూర్చుకొనుట ధనము ద్వార కలుగునేగాని ధనమే సహాయముగా మారజాలదు. ఇట్లు ప్రతివాడును నితరుల సహాయమును బొంది జీవింపుచుండును. ఈ సహాయమును సంపాదించుకొఱకే పురుషుడు మఱొకనికి సేవ చేయుచున్నాడు. అనగా తనదగు శరీరబలమునుగాని, మానసికశక్తినిగాని, హస్తకౌశలమునుగాని, మఱి యే యితర సమర్థతనుగాని, మఱొకని

లాభము కొఱకై యుపయోగించి ప్రతిఫల
ముగ దాను కోరుదానిని సంపాదించుకొనుచు
న్నాడు. ఇట్టి సేవ చేయక మానవుడు జీవింప
జాలడు. సేవచేయుటలో కొందఱు కేవలము
తమపక్షమునే తమకుగలుగు లాభమునే గణిం
చి, మెలంగుదురు; మఱికొందరు తమసేవల
నందువారి పక్షమును గూడ విచారింతురు.
మరియు గొందరు కేవలము విధియను భావ
ముతో వర్తింతురు. కేవలము శరీర భోగముల
కొఱకై పాటుపడుట యధమము. అట్లు పాటు
పడువారికి వీలగునంత ప్రతిఫలమును లాగవల
యునను చింతయేగాని యందుకు దగిన సేవ
చేయుచుంటిమా యను విచారణయుండదు.
వారు చేయు సేవ యందు గుణమును సత్యా
ల్పముగ నుండును. జీవితమును నిలుపుకొనుట
కై విధిలేక పాటుపడుదురే గాని తమ నిపుణ
తను వృద్ధిచేసికొని క్రమక్రమముగ నుత్తమసే
వను చేయుశక్తిని సంపాదింప యత్నింపరు.
వీరు సదా పరుల యొత్తిడికి లోనయి మాత్ర
మే పనిచేయుదురు. వీరికెన్నడును సుఖము

లేదు. ఎల్లప్పుడును నేదియో కొరతయే గాన్పించుచుండును. వీరి కితరులపై ననుతాప ముండదు. తమ నితరులు ప్రేమింతురను నమ్మకముండదు. ఎదుటివారిగూర్చి తాను విచారించునప్పుడుగాని, యితరులు దననుగూర్చి విచారింతురను తలంపు గలుగదు. ఈరీతి స్వార్థపరులు తామెన్నడు నభివృద్ధినందరు. ఎల్లప్పుడును దమ కేయనిష్టము వాటిలునోయను భీతితో నుందురు. తుదకు స్వకీయ కుటుంబమువారి ప్రేమకును బాత్రులు గాజాలరు.

ఇట్టి స్వార్థపరులును దమ సేవలరూపమున పరోపకారము జేయుచునేయుందురు. కాని యీసంగతి దా మెఱుంగరు. ఆ పరోపకార సాధనమువలన లభించు మార్దవహృదయము, ఉన్నతభావములు, యోగ్యత, వీరియెడ గాన్పింపవు. వీరి ప్రపంచము కడు సంకుచితము. పురాణములలో వర్ణింపబడిన రాక్షసులే వీరనవచ్చును.

కొంతమంది తా మొనర్చు పనులితరుల మెప్పుబడయ వలయుననియు నితరులకు

లాభదాయకములుగ నుండవలయుననియు, తద్వారా తమకు రానున్న ప్రతిఫల మధికము గావలయుననియు, గోరుచుందురు. వీరియెడ స్వార్థపరార్థచింతలు రెండును గాన్పించుచుందును. తమలాభమును, తమసేవలగొనువారిలాభమును, గూడ వీరి దృష్టియందుండును. పరులకు హెచ్చులాభమును జేకూర్చి తాము హెచ్చు ప్రతిఫలమును సంపాదింపజూతురు. తా మొనర్చు సేవను తమకు లభించు బ్రతిఫలమును బోల్చిచూచుచుందురు. వీరు స్వార్థపరులేయైనను బరోపకారమునుగూడ విచారింపుచుందురు. స్వలాభాపేక్ష హెచ్చినకాలదిని వీరు తమ నిపుణతను హెచ్చుచేసికొనుచుందురు. కొన్ని సందర్భములందు వీరసంతృప్తు లగుటయు, లేక గర్వితులగుటయు తటస్థింపవచ్చును. తా మొనరించు సేవకు దగిన ప్రతిఫలము రాలేదని భావింపవచ్చును. తాము శ్రమపడి తమ కౌశలమును వృద్ధి చేసికొనుట వృథాయని నిరుత్సాహులు కావచ్చును. కాని తమ సేవలను మఱొక తెన్నున

నుపయోగించి యెక్కువఫలమును బడయవ
చ్చునను నాశ వీరిని ప్రేరేపించుచుండును.
వీరిప్రవృత్తి దీర్ఘకాలము మందగించియుండదు.
మఱియు దాము లోకోపకారులమనుటే పాటిం
చుచు, దాము పొందుఫలమును విస్మరించి
వీరు గర్వితులుగావచ్చును. అయినను వీరివల
న పరపీడన ముండదు. ఆత్మస్తుతిపరాయణత
ప్రబలవచ్చును. చిరకాలాభ్యాసముచే బఱగు
సేవలు సాగుచునేయుండును. ఇటువంటివారు
మధ్యములని చెప్పవచ్చును. వీరి కన్యుల
యొత్తిడి మితముగా నుండిన జాలును. చాలవ
అకు స్వకీయప్రేరణముచేతనే వీరు వర్తింపు
చుందురు.

పైరీతిని నభ్యాసము చేయుటవలనగాని,
లేక స్వభావముచేతగాని కొందరు స్వలాభ
ము నంతగా గణింపరు. సదా పరోపకార
చింతచేతనే ప్రవృత్తులైయుందురు. పరులకు
నుపకృతి యొనర్చుట వారికి విధిగా దోచును.
ఇందుకు వాదనలుగాని తర్కముగాని వారికన
వసరము. వారు సహజముగ పరోపకారులై

యుందురు. తోడి జీవులకు సహాయముచేయు
టేవారికానందము. ఎదుటివారు శ్రేయమునం
దుటే వారి యాప్సితము. మనకొక రమ్యమ
గు పుష్పమును జూచిన సంతోషము గలిగినటు
ల వీరికి వికసిత వదనముల జూచుటవలన బర
మానందము గలుగును. వీరు ఉత్తములు.
వీరొనరించు సేవ మహా పవిత్రమైనది. వీరు
నిజముగు జగదుపకర్తలు. వీరు గావించు
ప్రతికార్యమును మహాయజ్ఞమే. వీరుభుజించు
నాహారము, వీరుత్రాగు పానీయములు, తుద
కు వీ రనుభవించు భోగములుసయితము
యజ్ఞములే యగును. వాని వలన వారు ప్ర
పంచమునకు సలుపు నుపకృతి హెచ్చుచుండు
ను. ఇట్టి వారు తా మనుభవించు దేనిచేతను
బద్ధులుగారు. వానికొఱకై మోహమును
బూనరు. తమ భోగములు మూడుమూరల
న్నర పరిమితిగల దేహమునకని భావించి మో
లగరు. జగమే వారి దేహము. లోకమే వారి
ప్రాణము. వారి శ్వాసయెల్ల మహాయజ్ఞమున
నర్పణమగు నాహుతియే. అట్టివారు ధన్యులు.

అటువంటి మహాపురుషులు దైవయోగము చేత జననమందవలయునుగాని, ప్రయత్నపూర్వకముగ సాధనచేసి యెవరుగాని పూర్ణస్వార్థత్యాగులును, పరోపకారధురీణులును గాగలరా యను సంశయము మనకు తోచుచుండును. కొంచెము సావధానముగ విచారణ సలిపితిమేని ఈ సంశయము నివారణ కాగలదు. మన వేదములు, పురాణములు, నితిహాసములు నేమని బోధించుచున్నవి?

ఈ చరాచర భూతప్రపంచ మంతయు, జగము సర్వమును యజ్ఞముచే బరగుచున్నది. ప్రథమమున హిరణ్యగర్భుడు మహాయజ్ఞమునుబూని యందు స్వార్పణము గావించుకొని విశ్వసృష్టి సలిపియున్నాడు. వాని నిరంతరార్పణముచేతనే ప్రకృతియెల్ల స్థితి గాంచుచున్నది. మనమందరమును వాని యర్పణము యొక్క స్థూలరూపము లనియే చెప్పవలయును. వాని యాగసంకల్పమే మనయందు దనురాగముగను, ప్రేమముగను, ననుతాపముగను, వాత్సల్యముగను, మోహముగను, బెక్కు

రూపముల వెలయుచున్నది. ఒక్క ప్రాణశక్తి యే స్థూలప్రపంచమున నుష్ణముగను, తేజస్సుగను, విద్యుచ్ఛక్తిగను, చలనముగను, ననేక విధముల బరగుచుండ-నేర్పరియగు భౌతికశాస్త్రజ్ఞుడు వానినెల్ల దనయిచ్చవచ్చిన రూపాంతరమును బొందించి వినియోగించురీతిని, మన హృద్గతమగు ననుభావముల నన్నింటిని మన యిష్టమువచ్చిన భావముగ మార్చగలము. ఇందుకొకింత ధర్మపరిజ్ఞానమును సాధనయు నవసరము. ఈ ప్రపంచమున నవతరించిన మహాత్ముల జీవితములను వారిబోధలను విమర్శించితిమేని మనకీవిషయము తెల్లముగాగలదు. అఖండ కల్యాణ స్వరూపులగు శ్రీరామాదులు స్వార్పణముగావించి జగదుద్ధారణ నిమిత్తమై సంకుచిత మానవరూపముల దాల్చి, యొక్కొక్క గృహమును, గుటుంబమును దమవిగ నంగీకరించినటుల నటించిరి. క్రమక్రమముగ నుత్తమవిద్యాభ్యాసమును సలిపి జగమునగల జీవకోటినెల్ల దమదైనటుల భావించి మెలగి, తుదకు బ్రకృతి యంతయు

దామేయనియు బోధించిరి. అటువంటి భావముల నంగీకరించిన వా రెటుల జీవింపవలయునో దమవృత్తములచే బ్రదర్శించిరి. వారు నడపిన జగన్నాటకములు మనకు మార్గదర్శకములు. మనమును మన నిజస్వభావమును బ్రకాశమునకు దేవలయు నంటిమేని, మన మే మహాసంకల్ప ప్రతిఫలముగ నుంటిమో ఆమహాయజ్ఞమును నడుపవలయును. లోక సంగ్రహార్థమై త్యాగశీలమును సాధనచేయవలయును. పరోపకార జీవితమునకు గడంగవలయును. ఉత్తమసేవకులము గావలయును. బాహ్యప్రేరణ లేకయే, స్వబుద్ధిప్రేరణచేతనే లోకసేవకు బూనవలయును.

అన్ని మతగ్రంథములును, నన్నిదేశములందలి తత్త్వజ్ఞులును సేవాధర్మ ముత్కృష్ట మని బోధించిరి. క్రీస్తు లోకరక్షణార్థమై స్వార్పణము గావించుకొనెను. తన జీవితము నర్పించెను. తనను సిలువపై బంధించి ప్రాణము దీయుచున్న వారి మోక్షముకొఱకై ప్రాణావసానకాలమునందు బ్రార్థించిన మహాత్ముడు. గ్రుడ్డివారికిని

కుంటివారికిని సహాయముచేయుటయు, దాహా
ముగొనిన దీనునికి బురిసెడు నీళ్లుపోయుటయు
దనకు సేవగా మారి స్వర్గప్రాప్తి నొసంగజా
లువనియు, అందు చిత్తశుద్ధియే ముఖ్యమనియు
దానము చేయబడిన వస్తువు ప్రధానము కా
దనియు, బోధించినాడు. ఈ బోధ సర్వసామా
న్యులకు గూడ పరోపకార సాధనయం దెంత
యు నుత్సాహమును గొలుపుచున్నది.

మహమ్మదు నిటులనే బోధించినాడు. శా
శ్వతజీవి గానెంచువాడు హత్యగావించు కొ
నవలయునని చమత్కారముగా బోధించినా
డు. అహంకారము దనను దాను చంపుకొని
పూర్ణస్వార్థత్యాగ శీలుడైన నరుడు శాశ్వత
జీవి యగునని దాని భావము. ఈ మహాపురు
షుని యుపదేశము నకుంఠితముగ నాచరణలో
బెట్టిన నరు లెంతటి పరోపకారులుగనుందురో,
యెట్టి పావనవర్తనులైయుందురో, యెట్టి
సేవావ్రతులై యుందురో, వేరుగ దెలుపవల
యునా? బుద్ధభగవానుడు నిటులనే బోధించి
నాడు. తన జీవితము నంతను బ్రపంచమున

జూపట్టు దుఃఖమును నివారించు మార్గమును గనుగొనుటకును, నా మార్గము నందఱికిని దెలుపుటకునై వ్యయముచేసి యుండెను. వీరి మతమును స్వీకరించినవారు పూర్ణత్యాగశీలురై యుండి, యెక్కడ రోగులు, వికలాంగులు, దుఃఖార్తులు గనబడినను వారికి నుపచారము చేయుట జీవితధర్మముగా నవలంబింపవలయును. ఇటుల నవతారపురుషులెల్లరు త్యాగశీలమును, పరోపకారవిధిని బోధించియుండిరి. "పరోపకారముచేయుటే పుణ్యము, పరపీడనమే పాపము" అనగా నిర్మలసేవావ్రతమే పారమార్థికధర్మము, స్వలాభాపేక్షచే నితరులకు బాధగలించుట దోషము ననుటలో జిజ్ఞాసాపరులందరు నేకీభవించిరి. ఈ మహాయజ్ఞదీక్షనే యనేకు లనేకభంగుల నాంకిత భాషాభేదముతో నుపదేశించిరి.

మఱియు బరోపకృతిసలుపుట నరుని స్వభావము నై యున్నది. తలిదండ్రు లష్టకష్టములబడి బిడ్డల బోషింత్రుగదా! చిన్నబిడలునముతము గడ్డిని నాకునలమును మేకలు మొ

దలగు. వానికి దిననిచ్చుచు మహదానందము ననుభవించుట మన మందఱము నెఱుంగుదుము. పసివారు సయితము దాము దినువానిని నెయ్యులకు బంచియిచ్చి ముదమందుదురు గదా! ఇంతయేల! ఆర్తు లెవరేని గాన్పించినచో మన నేత్రములనుండి కన్నీరు కారును. అప్రయత్నముగ సానునయంపు వాక్కులు మన నోట వెలువడును. మనకేమని వెడలిపోవ గాళ్లాడవు. సానుభూతి యనునది మనకు నైజము. అపమార్గమునబడి మనమీ సహజ సుగుణమును నడచివేయుచుంటిమేగాని, దాని యభావముచేత సేవాధర్మము నుపేక్షించుట లేదు. పరోపకారజీవితమును సాధనలో బెట్ట వలయుననిన మనమేదో నూతన లక్షణమును, మానవాతీతధర్మమును దేనినో కష్టపడి సంపాదింప నవసరములేదు. సృష్టికర్త దేనిచే నీ జగము నంతను సృష్టించెనో, దేనిచే మన హృదంతరముల నన్నింటిని నింపి యుండెనో దేనిమహిమను మహాత్ములెల్ల తేటతెల్లముగ బోధింపుచుందురో, దేనిని క్షుద్రమగు స్వార్థ

పరతచే మనమడచిపెట్టుచుంటిమో యట్టి ప్రేమను బలాత్కారముగ నరికట్టక వర్తించి తిమేని మహాపవిత్రమగు సేవావ్రతము మన కత్యంతసులభ మగును.

ఉత్తమసేవావ్రతమునకు తగిన పూర్ణార్హత యందఱికిని సిద్ధముగ లభింపదు. అఖండస్వార్థత్యాగము సామాన్యులయందు బ్రస్ఫుటముగ బ్రకాశింపదు. ఇప్పటి విపరీత నాగరికస్థితిలో మిగుల నరుదు. అయినను మనము స్వార్థమును బూర్తిగ బాలించుకొనుచును పావన సేవావ్రతమునుగూడ సాధన చేయ బ్రారంభింపవచ్చును. స్వలాభార్థమై మనము చేయు ప్రతి పనియు నితరులకును గొంత లాభకరముగ నుండునటుల జూడవలయును. మన జీవితకార్యములందు బరుల కుపకార ముండకపోదు. దానినిగూడ మనసంకల్పమునందు జేర్చుచుండవలయును. దీనివలన బరశ్రేయమునువిచారించుట యలవడును. పరోపకార ధురీణులమను గర్వము మన యందు బొడమినను లోటులేదు. మన చైదము లన్నింటను గ్రమముగ

బర శ్రేయోభిలాష ప్రాధాన్యమును వహించి యహంకారమును బారదోలును. కృత్రిమము లేక మనసంకల్పమును సదా నిర్మలముగ నుంచిన జాలును. ఇట్టి వృత్తము స్వభావముగ నేర్పడినకొలదిని మన స్వభావము సాత్వికమై స్వార్పణము నైజముగ గనబడుచు, సేవావ్రతమానందలీలయై, మనజీవితమే మహాయజ్ఞమై వెలయుగలదు.

మొదట క్షుద్రమును, స్థూలమును నగు స్వార్థపరతతో నారంభమైన సేవావ్రతము క్రమక్రమముగ బరార్థవిచారణకును, స్వార్థత్యాగమునకును, నహంకారనాశమునకును, శుద్ధసాత్వికవృత్తికిని, జగచ్ఛరణ్యమగు విశుద్ధప్రేమకును, దుదకు మోక్షమునకును సోపానపాళిని నిర్మించును. ఈ సేవావ్రతమునకగు సంకల్ప శుద్ధియున్నం జాలును. అది మొదట నెంత యల్పముగ నున్నను దుదకు ఘనాంతరఫలము నిచ్చును. మోక్షమునుసయితము సులభముగావించు పవిత్రసేవావ్రతమూనువాడు గర్వియగునా? మోక్షమును వ

హాఫలమును దా బొందుచుంటమ గ్రహించు నేని దాను లోకమున కేదో యుపకారము చేయుచున్నట్లు విఱ్ఱవీగునా? తాను లోకమున కర్పించు స్వల్పమగు నుపకృతికై తాను పొందు ప్రతిఫలము ఘనతరమైనదని యెఱింగి వినమ్రుడైయే యుండును. గర్వితుడై చెడునను భీతి లేదు. సేవావ్రతమును సాధన చేయుటకు బ్రారంభించినవారు మొదట నొక దినచర్యా పుస్తకమును బెట్టుకొని దానియం దనుదినమును దా నితరుల కొనరించిన యుపకృతినొక్కదాన్నైనను వ్రాయుచుండవలయు నని విజ్ఞులు కొందఱు బోధింపుచున్నారు. ఈచర్య గర్వహేతువగుననియు, నిట్టిపుస్తకములు యజమానులగూర్చి స్తోత్రపాఠముల కేయునవనియు గొందరుఱు శంకించుచుండిరి. ఇందు గొంత సత్య ముండవచ్చును. కాని యజమానులు సేవావ్రతదీక్షను బూనినవారనియు నట్టిజ్ఞానముతోడనే సర్వకాలసర్వావస్థలందును మెలంగుదురనియు గ్రహించిన, యా భీతి తొలంగును. [illegible]

తోచుచున్నది. తా మొనరించిన యుపకృతి తోపాటు, తాము పొందిన యుపకారమును గూడ ననుదినమును వ్రాసి పెట్టుకొనవచ్చును. జగమున మన కుపకారము నొసంగు విషయము లనేక మనుదినమును ననుభవములోనికి వచ్చుచున్నట్లు గ్రహింపనగును.

ఈ సకల చరాచర భూతప్రపంచమును సృష్టించి పాలించు నీశ్వరుడు తన ప్రపంచమునకు దాను సహాయముచేయలేక యత్యల్పప్రజ్ఞులమగు మన యుపకృతి కాశించుచుండెనా? సర్వశక్తివంతుడును, దయామయుండు నగు భగవంతుడుండ లోకమున నిందఱు కుంటివారు, గ్రుడ్డివారు, వికలాంగులు నిస్సహాయులు నుండ నుపేక్షించుటేల? మనము దీనరక్షణాలయములను, వైద్యశాలలను, సేవాసదనములను నిలిపి యీశ్వరునిచే జేవిడువబడిన వారిని రక్షించుట లేదా? అను ప్రశ్నలు సామాన్యుల బాధింపుచున్నవి.

నరుడు తా నెంత గొప్పవాడైనను, నతడు చేయు మహాఘనకార్యములు సయితము

భగవంతుని కార్యములతోఁ బోల్చి చూచిన నత్యంత క్షుద్రములై యొప్పును. స్వభావము చేత, మన మీప్రపంచమున నున్నంతవఱకును నేదోయొక పనిని చేయక నిమిషమైన నూరకుండలేము. ఆ పనిని యోగ్యతరముగ జేయుటకును, దానివలన సత్ఫలమును సంపాదించుటకును, మనము తరించుటకును విశుద్ధ సంకల్ప మావశ్యకము. శుద్ధసంకల్పము పరోపకారేచ్ఛచే దప్ప సాధ్యముకాదు. పరోపకారాభిలాష మన యుపకృతి నరించు వృష్టి గాన్పించినగాని ప్రేరణము గాంచజాలదు. ఈ ప్రేరణమున కవకాశము గల్పించుటకే పరమేశ్వరు డాయా యార్తుల రూపమున దర్శనమిచ్చుచుండె నని తత్వవేత్త లుపదేశించుచున్నారు. ఇదెంతయు సత్యము. సర్వాంతర్యామియు, జగన్మయుడు నగు పరమాత్మ యీా యార్తులందు నుండుగదా! ఈ యార్తుల జూచిన మనయందు ప్రేరణముగాంచు ననుతాపము రూపాంతరమున వెలయు నీశ్వరసేవాభిలాషయే. మన తరుణోపాయ

మే. అందువలన "మనము పనిచేయుక తప్పదు. సతతము సత్కార్యాచరణమున మెలగవలయును. ఏలయన నదియే మనకు మహాప్రసాదము. మనము తరించుట కది యొక్కటే మార్గము. మనమే దేని ఉపకారము చేసియుండిన యే యాచకుడు గాని మనకొక పైసానైనను బాకీయుండెనని తలచరాదు. మనమే వానియెడ ఋణస్థుల మగుచున్నాము; అత డనుగ్రహించి మన సేవాధర్మము నాచరణలో బెట్టుకొనుట కవకాశ మొసగుచున్నాడు. మనము ప్రపంచమున కుపకారము చేయుచుంటి మని గాని, చేయగలమని గాని తలంచుటయు, వారికిని వీరికిని మేలొనరించితి మని గర్వించుటయు శుద్ధ మూఢభావము! ఆతలంపే మూఢత్వజనితము. మూఢభావములు దుఃఖకారణము లగును. మన మెవరికో యుపకారము చేసితిమని తలచి యతడు కృతజ్ఞత జూపవలయునని కోరుట, యతడారీతిని జేయ లేదనుకొనుట విషాదమును దెచ్చిపెట్టును. మనము చేయుదానికి బ్రతిఫలముగా

నేదియో? రావలయునని మనము కోరనేల?
నీ వుపకార మొనరించినవానిం గూర్చి నీవే
కృతజ్ఞుడవై మెలగుము. వానిద్వారా భగవం
తుని సేవ లభించినదని సంతసించుము. తోడి
మానవుల సేవించుటద్వారా పరమేశ్వరార్చ
నము లభించుట మన యదృష్టముకాదా?"
అని సేవావ్రత మహిమమును జక్కగ బోధించు
శ్రీ వివేకానందుని యమృత వాక్యములను
సదా స్మరింతుముగాక!

మతబోధలును తత్వవిదుల యుపదేశములు
ను జిజ్ఞాసాపరుల యనుభవములు నిట్లుండగా
దురదృష్టవశమున నీ యర్వాచీనకాలమున
సేవావ్రతమహిమ ప్రడుమి యెల్లెడల నరుదైన
ది. దానిని పునరుద్ధరణ మొనరింప వివేకానంద
దయానంద ప్రముఖులు మన దేశమున జాలప్ర
తిష్ఠాపనలను నెలకొల్పిరి. దీనినే మఱొకరూప
మున "భేడన్ పవెల్" అనుభటాగ్రేసరుడుహా
ణ దేశమున నెలకొలిపెను. బాలభటవర్గములు
దానిశాఖలే. ఉత్సాహశీలురగు పాశ్చాత్యు
లా ప్రతిష్ఠాపనము యూరపు, అమెరికా ఖండ

ములం దెల్లెడల నల్లుకొనునటుల బోధించిరి. అయ్యది మన దేశమునకును బ్రాకినది. పాఠశాలలవిద్యార్థులును యువకులును దాని నాదరించుచున్నారు. పంచదార యేరూపమున వరలినను దీపిగనే యుండురీతిని సేవావ్రత మేరూపమున బరగినను మాననీయమే! ఈరూపమును దేశకాలానుసరణముగ నున్నది. దీనినాచరణలో బెట్టుట యవశ్యకర్తవ్యమే.

ప్రపంచమంతయు బ్రజాస్వామికధర్మముమీదను స్వయంనిర్ణయసూత్రమునను సరించియు నడుచుచుండ సేవావ్రతము సాగునెట్లనుశంక యనవసరము. ఈసేవాధర్మముస్వయంనిర్ణయసూత్రము ననుసరించియే నడచును. ఈసేవ యైచ్ఛికము. బలాత్కరించు నియామకుడు లేడు. ఇట్లనుటచే భటనాయకులు, భటశిక్షణము, లేదనుటకాదు. సర్వమును బ్రేమమయమై నడచుటచేత నందరు సోదరులై యైకమత్యముతోడ, మెలంగుచుండ నాయకుల యుత్తరువులు తమహృదంతర ప్రేరణలుగనే భావింపుచు తదితరులు వర్తింతురు. సర్వమును ప్రేమమయ

ము. సర్వమును నిజాత్మమయము. బాలభటజీవితము, వారిసేవావ్రతము, సృష్టికర్తయొక్క లోకపరిత్రాణ మహాసంకల్పముతో నైక్యము గాంచిన మహాయజ్ఞమే యగును. ఆపావన క్రతువునకు బ్రతి బాలభటుడును యజ్ఞకర్త యగుచున్నాడు. ఋత్విక్కులు బాలభట సోదరబృందమే. బాలభటనాయకులే యుపద్రష్టలు. యాగపశువు స్వార్థపరత. యజ్ఞఫలము పరమేశ్వరసంకల్ప నిర్వహణము. ఇటుల వర్తిలు నీ పూజనీయ జీవిత మహాయజ్ఞమునకు బాలభటవర్గము పరాపేక్షలేక సర్వసమర్థతతో నొప్పుచున్నది. మఱియు వీరి యజ్ఞసంకల్పము భగవత్సంకల్పముతో నభేదత్వమున బరగునదిగాన, లోకమందలి బాలభటవర్గము లన్నియు బ్రత్యక్షముగనో పరోక్షమార్గముననో యొక్క మహావృక్ష శాఖలై వెలయుచున్నవి. "నన్నెఱుంగకయే యనేకులు నన్ను సేవింపుచుండిరి" అని క్రీస్తు చెప్పినటుల బాలభటులు పరస్పరావలోకనమును ప్రత్యక్షబాంధవ్యమును లేకున్నను

బాలభటశాసనము వలన తాత్వికాద్వైత సిద్ధిని పొంది వరలుచుందురు. ఎందెందు స్వార్థపరతలేని నిష్కళంక ప్రేమైక సేవావ్రతము నడచునో యా ప్రదేశము లెల్ల స్వర్గతుల్యము లే యగును. శ్రీ హరిశ్చంద్రుడు కాపుండిన స్మశానవాటి కైలాసముగ రూపాంతరమందినటుల, వినిర్మల సేవావ్రతుని కర్మక్షేత్రము దేవలోకమే యగును. ఈ మహిమ నెఱింగిన పావన సేవావ్రతులు ధన్యులు. ముమ్మాటికిని ధన్యులు. ఓం శాంతి శ్శాంతిః.

www.mohanpublications.com

మోహన్ పబ్లికేషన్స్‌లో లభించు
పుస్తకముల పట్టిక
(Book List)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్రాది
అనేక విషయాలు తెలుసుకోండి...

ఫేస్‌బుక్ **మోహన్ పబ్లికేషన్స్** పేజ్ లైక్ చేయండి.

Like us to follow:
MOHAN PUBLICATIONS
Rajamahendravaram



0883 - 246 2565
903 246 2565

మోహన్ పబ్లికేషన్స్,

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533101.

WWW.MOHANPUBLICATIONS.COM

మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ.10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీ వ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాథ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాథవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00
31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00

63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మీ	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00

30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00
36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00

65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00

3. శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాధ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00

24.	శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25.	ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26.	షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27.	సాయిసత్యవ్రతం	30-00
28.	సాయి అనుగ్రహమ్	120-00
29.	నవగురువారాల వ్రతకల్పము	15-00
30.	శ్రీదత్తలీలామృతము	99-00
31.	హృదయంలో సాయి	15-00
32.	శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	120-00
33.	గజాననమహరాజ్ చరిత్ర	99-00

4. జ్యోతిషాలు

1.	'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72-00
2.	గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3.	ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4.	ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	50.00
5.	ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6.	కాలచక్రంజ్యోతిషక్యాలండర్	25.00
7.	గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	25.00
8.	శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	25.00
9.	సాదా క్యాలండర్	5.00
10.	పాకెట్ క్యాలండర్	15.00
11.	తాజకనీలకంఠీయమ్	100-00
12.	కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13.	జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14.	మానసాగరి జాతకపద్ధతి	180-00
15.	వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16.	వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17.	సింపుల్ రెమిడీస్	180-00
18.	శంభు హోరప్రకాశిక	250-00
19.	పూర్వ పరాశరి	100-00
20.	పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21.	ప్రశ్న సింధు	99-00
22.	నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23.	సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24.	దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00

25.	ఆయుర్దాయ నిర్ణయం	63-00
26.	జాతక గణిత ప్రవేశిక	63-00
27.	జ్యోతిషమర్మబోధిని	63-00
28.	జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29.	ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30.	జాతక మకరందం	63-00
31.	జ్యోతిష సరస్వతి	63-00
32.	మీజననకాల విశేషాలు	63-00
33.	ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34.	జ్యోతిష స్వయంబోధిని	63-00
35.	శుభముహూర్త శిరోమణి	63-00
36.	నక్షత్ర ఫలమంజరి	36-00
37.	పంచాంగం చూసే విధానం	36-00
38.	సర్వార్థ జ్యోతిషం	36-00
39.	ప్రాథమిక జ్యోతిషం	36-00
40.	నవరత్నములు శుభయోగములు	36-00
41.	శుభశకునాలు	30-00
42.	హస్తరేఖాఫలితాలు	36-00
43.	సంఖ్యల్లో భవిష్యత్	36-00
44.	ముహూర్త దీపిక	99-00
45.	పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46.	కలలు ఫలితాలు	30-00
47.	జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48.	మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49.	జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50.	గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51.	ప్రశ్నచండేశ్వరమ్	63-00
52.	ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53.	జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54.	అంగసాముద్రికం	36-00
55.	హస్త సాముద్రికం	63-00
56.	లాల్ కితాబ్	99-00
57.	శకునశాస్త్రం	63-00
58.	ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59.	పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00

60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
81.	లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82.	గౌతమసంహిత	63-00
83.	హోరరత్నమాల	63-00
84.	జాతకఫల మణిమంజరి	200-00
85.	పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86.	దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87.	వింత జోస్యములు	63-00
88.	షోడశవర్గులు	200-00
89.	రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90.	చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91.	కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92.	బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93.	గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94.	శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00

95. శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98. ముహూర్తమార్తాండం	63-00
99. లఘుజాతకం	63-00
100. జాతకాలంకారము	63-00
101. మేషలగ్న ఫలితములు	99-00
102. వృషభ లగ్న ఫలితములు	99-00
103. మిధున లగ్న ఫలితములు	99-00
104. కర్కాటక లగ్న ఫలితములు	99-00
105. సింహలగ్న ఫలితములు	99-00
106. కన్యలగ్న ఫలితములు	99-00
107. తుల లగ్న ఫలితములు	99-00
108. వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109. ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110. మకర లగ్న ఫలితములు	99-00
111. కుంభ లగ్న ఫలితములు	99-00
112. మీన లగ్న ఫలితములు	99-00
113. నారద సంహిత	200-00
114. పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117. రాహు కేతువుల యోగము	99-00
118. ఛాయాగ్రహములు	99-00
119. జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00

129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130. ప్రశ్నతంత్ర	75-00
131. ముహూర్తం	75-00
132. విశిష్ట జాతకములు	125-00
133. భారతీయఫలితజ్యోతిషం	125-00
134. 300 ముఖ్యమైన యోగములు	125-00
135. జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి
శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136. బృహత్‌పరాశరహోరాశాస్త్రము-1	200-00
137. బృహత్‌పరాశరహోరాశాస్త్రము-2	200-00
138. బృహత్‌పరాశరహోరాశాస్త్రము-3	200-00
139. బృహత్‌పరాశరహోరాశాస్త్రము-4	200-00
140. భావార్థరత్నాకరము	100-00
141. ముహూర్త చింతామణి	100-00
142. ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143. స్వప్న శాస్త్రము	36-00
144. శతయోగమంజరి	50-00
145. వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146. దైవజ్ఞవల్లభం	75-00
147. వసంతరాజశకునమ్ (బృహత్‌శకునశాస్త్రం)	250-00
148. వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149. వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150. వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151. వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152. అనుభవసులభవాస్తు - 1	50-00
153. అనుభవసులభవాస్తు - 2	100-00
154. పంచాంగ వివేకము	99-00
155. వశిష్ఠ సంహిత	360-00
156. పంచపక్షి శాస్త్రం (కేస్‌బైండ్)	200-00

5. వాస్తులు

1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2. వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3. వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4. మీరూ మీ వాస్తు	63-00

5.	గృహవాస్తు చిట్కాలు	63-00
6.	వాస్తు పూజ	63-00
7.	వాస్తు సూత్రములు	63-00
8.	వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9.	గృహవాస్తు వర్గులు	99-00
10.	విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11.	విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12.	విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13.	ఆధునిక గృహవాస్తు	99-00
14.	శుభవాస్తు	270-00
15.	వాస్తుయంత్ర రత్నావళి	120-00
16.	వాస్తుశాస్త్రం	120-00
17.	హౌస్ ప్లాన్స్	63-00
18.	గృహనిర్మాణ వాస్తు	63-00
19.	వాస్తు రెమెడీస్	63-00
20.	గృహవాస్తు దర్పణం	63-00
21.	జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22.	వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23.	వాస్తుశిరోమణి ,,	120-00
24.	వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25.	పంచవాస్తు పారిజాతం ,,	120-00
26.	వాస్తుడిండిమమ్ ,,	63-00
27.	వాస్తుదుందిభి ,,	120-00
28.	విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29.	కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30.	జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31.	మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32.	వాస్తు జ్యోతి	63-00
33.	మన ఇల్లు-మనవాస్తు	99-00
34.	వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35.	వాస్తు దర్పణం	120-00

6. మంత్రశాస్త్రాలు

1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00

4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్ఠాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00
36.	రుద్రయామళతంత్రం	250-00
37.	లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38.	హిరణ్యశూలినీ తంత్రమ్	250-00

39.	మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40.	శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41.	స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42.	కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43.	శాంతితంత్రమ్	250-00
44.	యంత్రసిద్ధి	360-00
45.	శ్రీ లక్ష్మీతంత్రమ్	360-00
46.	మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్)	360-00
47.	మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్)	360-00
48.	మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49.	ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50.	కామధేనువు తంత్రం	360-00
51.	శూలినీదుర్గాతంత్రం	360-00
52.	శ్రీవిద్య రహస్యం	290-00
53.	కులార్ణవ తంత్రమ్	150-00
54.	ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55.	సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00

7. గ్రంథాలు - ఆరాధనలు

1.	భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2.	భగవద్గీత (వచనం)	99-00
3.	భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2.	గణేశ ఆరాధన 1	99-00
3.	గణేశోపాసన 2	99-00
4.	నవగ్రహవైభవం	99-00
5.	నవగ్రహ రెమెడీస్	99-00
6.	నవగ్రహ వేదం	99-00
7.	శనిగ్రహారాధన	99-00
8.	ఆదిత్యారాధన	99-00
9.	సుబ్రహ్మణ్యారాధన	99-00
10.	శ్రీ శివ ఆరాధన	99-00
11.	లక్ష్మీ ఆరాధన	99-00
12.	హనుమదారాధన	99-00
13.	లలితారాధన	99-00
14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00

16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00

51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00
54.	దేవుళ్ళు డాట్ కామ్	99-00
55.	గణపతిభాష్యం	99-00
56.	యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	99-00
57.	నవయోగులు	99-00
58.	ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు	99-00
59.	సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)	99-00
60.	సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)	216-00
61.	సకలదేవతా సహస్రనామములు	99-00
62.	ఆధ్యాత్మిక సూక్తి నిధి	99-00
63.	బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు	99-00
64.	సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు	99-00
65.	శ్రీ లక్ష్మీసన్నిధి	99-00
66.	శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం	99-00
67.	మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	99-00
68.	మ్యాజిక్‌గైడ్	99-00
69.	చదరంగం	99-00
70.	పంచముఖ హనుమత్ వైభవం	63-00
71.	గరుడపురాణం	40-00
72.	మాఘపురాణం	36-00
73.	శివపురాణం	36-00
74.	వైశాఖపురాణం	36-00
75.	కార్తీక పురాణం	36-00
76.	కార్తీక పురాణం (చిన్నది)	25-00
77.	సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	63-00
78.	పెద్దబాలశిక్ష	50-00
79.	గాయత్రీ మహిమ	36-00
80.	వృక్షదేవతలు	63-00
81.	యాజుష స్మార్త సంస్కార చంద్రిక	200-00
82.	సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్	150-00
83.	చతుర్వేదములు	120-00
84.	నవగ్రహారాధన	120-00
85.	తాళపత్ర సమాహార గోపురం	120-00
86.	మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)	250-00

87.	మానవధర్మములు		120-00
88.	వేదమంత్ర సంహిత		120-00
89.	సహస్రలింగార్చన		120-00
90.	శ్రీ శివగీత		120-00
91.	ద్వాదశఉపనిషత్తులు		120-00
92.	పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
	(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93.	బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94.	బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95.	బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00
96.	కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు		63-00
97.	దక్షిణావృత శంఖములు		63-00
98.	108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శిని		36-00
99.	ధర్మసింధువు(కేస్‌బైండింగ్)		270-00
100.	భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని		99-00
101.	చిలుకూరి బాలాజీచరిత్ర		36-00
102.	భగవత్‌స్తుతి		63-00
103.	సూర్యోపాసన		36-00
104.	కాశీఖండం		250-00
105.	దేవీభాగవతం		360-00
106.	శ్రీ ఆంజనేయం		216-00
107.	ధర్మసందేహాలు		216-00
108.	ఆధ్యాత్మిక దైవిక వస్తువులు		250-00
109.	రామాయణం		600-00
110.	పోతన భాగవతం		900-00
111.	శివమంత్రములు		63-00

8. వైద్య గ్రంథాలు

1.	ఆహారం ఆరోగ్యం	36-00
2.	మూలికావైద్య చిట్కాలు	36-00
3.	ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4.	గృహవైద్య రహస్యాలు	36-00
5.	గృహవైద్యసారం	36-00
6.	హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7.	ప్రకృతివైద్యం	36-00
8.	ఆహారం-వైద్యం	99-00

9.	సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10.	ఆయుర్వేదమ్	36-00
11.	ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12.	దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13.	ఏకమూలికావైద్యం	99-00
14.	అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15.	రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16.	ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17.	ఒబెసిటి	99-00
18.	హెల్త్‌గైడ్	99-00
19.	ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20.	ఫుడ్‌థెరపి	63-00
21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00

9. అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00

9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00

10. భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00

11. హిట్స్ సాంగ్స్

1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00

5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00

12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శాలీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవేవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకాలు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00

కాశీరామేశ్వర మజిలీ కథలు		63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)		600-00
ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు		595-00
ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు		
విశ్వకర్మ ప్రకాశము		80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	,,	250-00
నారద సంహిత	,,	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము	,,	60-00
మయమతము - వచనము	,,	80-00
బృహత్సంహిత - వచనము	,,	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి		......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)		....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు	,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక	,,	....
మహాదశా పారిజాతం	,,	....
వాస్తు నారాయణీయం	,,	120-00
యోగావళీఖండం	,,	120-00
ముహూర్తసింధువు		150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)		1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)		370-00
నిర్ణయసింధు (2భాగాలు)		590-00
సాయి...	,,	45-00
శ్రీ దుర్గానందలహరి	,,	200-00
ఆరతిసాయిబాబా	,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)		500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర		100-00

సుమారు 100 సం॥రాలునాటి ప్రాచీన ప్రతులు తిరిగి
ఈ క్రింది గ్రంథములు ప్రచురించబడినవి.

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00

హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00
గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00

వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00
శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్థంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహూర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00